క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నడిగూడెం ఎంపీటీసీ సభ్యుడు గుండు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్ పద్మావతి యువసేన మండల అధ్యక్షుడు వేపూరి సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల ప్రభాకర్‌రెడ్డి, ఎలకా రామిరెడ్డి, వేపూరి తిరుపతమ్మ, కాసాని శివలింగం, గుండు మహేందర్, పల్లపు శ్రీను, గుండు విజయరామారావు, దున్నా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలను వృథా చేయొద్దు



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : ఆహార పదార్థాలను వృథా చేయొద్దని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార వృథా నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల వృథా నివారణపై వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నేరేడుచర్ల పరిసర ప్రాంత ప్రజలు శుభకార్యాలు, వివిధ వేడుకలు జరిగినప్పుడు మిగిలిన ఆహార పదార్థాలను వృథా చేయకుండా పేదలకు అందించేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, సభ్యులు రాచకొండ శ్రీనివాస్‌రావు, గుండా సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, శ్రీను, ప్రభాకర్, నటరాజ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

మానసిక దివ్యాంగుల కేంద్రంలో అన్నదానం



నగదు అందజేస్తున్న ముదిరెడ్డి నళిని, వెంకట్‌రెడ్డి దంపతులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లో గల మానసిక దివ్యాంగుల కేంద్రంలో నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురంనకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని– వెంకట్‌రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం దివ్యాంగుల కేంద్రానికి రూ.5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లుపల్లి మాధవరెడ్డి, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

అన్నదానం.. పుణ్యకార్యం

కోదాడరూరల్ : మాలధారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఎంతో పుణ్యకార్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మాలధారులకు దాతలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు రంజిత్, సీతారావమ్మ, సూర్యప్రకాష్, శోభరాణి, పూజారి కృష్ణ, అనంతచారి, వెంకటకృష్ణ, పుల్లయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

మేళ్లచెరువులో విశిష్ట పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ, ఆశీర్వచనాలు, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ కొండారెడ్డి, అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, కొండారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నిమ్మతోట దగ్ధం

నడిగూడెం : షార్ట్‌సర్క్యూట్ కావడంతో నిమ్మతోట దగ్ధమైంది. ఈ ఘటన మండలంలోని చెన్నకేశ్వాపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మిక్కినేని వెంకటేశ్వరరావు నిమ్మతోటలో ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్ కావడంతో నిప్పురవ్వలు లేచి తోట దగ్ధమైంది. మంటలు క్రమేపీ చెలరేగి నర్సింహులగూడెం వైపు వెళ్తుండడంతో సకాలంలో స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై ఆర్పడంతో పెనుప్రమాదం తప్పింది. సంఘటనా స్థలాన్ని ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్ పరిశీలించి, రైతులు, ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కరెంట్ సౌకర్యం కల్పించేదెప్పుడో..

- డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఐదేళ్లు
- వసతులన్నీ కల్పించినా విద్యుత్ ఏర్పాటులో జాప్యం
- పనులు పూర్తయితే ఇళ్లల్లో ఉండేందుకు ఆశగా లబ్ధిదారుల ఎదురుచూపులు



బేతవోలులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు

చిలుకూరు : అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది చిలుకూరు మండలంలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల పరిస్థితి. ఇళ్లు వస్తే సొంతింటి కల నెరవేరుతుందని అనేక ఏళ్లుగా ఎదురుచూస్తున్నా ప్రభుత్వ నిర్లక్ష్యం వారికి ఐదేళ్లుగా నిరాశే మిగులుస్తోంది. చిలుకూరు మండలంలో మొత్తం 160 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించారు. ఆర్లెగూడెంలో 20, పోలేనిగూడెంలో 40, నారాయణపురంలో 40, బేతవోలు గ్రామంలో 60 ఇళ్లు నిర్మించారు. ఇళ్లు నిర్మించిన అనేక ఏళ్ల తరువాత అవి శిథిలావస్థకు చేరే దశలో అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేసి గృహ ప్రవేశాలు చేయించారు. కానీ త్వరితగతిన ఇళ్ల వద్ద వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో అనేక ఏళ్లుగా ఆ ఇళ్లు నిరుపయోగంగానే ఉన్నాయి. ఎట్టకేలకు ఇటీవల ఇళ్ల వద్ద వసతులు ఏర్పాటు చేసినా చివరకు కరెంట్ సౌకర్యం మరిచారు.

వసతులు కల్పించారు.. కానీ

అయితే డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో వసతులు ఏర్పాటు చేశారు. అర్లెగూడెంలో 13 లక్షలతో, నారాయణపురంలో 27 లక్షలు, బేతవోలులో 26 లక్షలు, పోలేనిగూడెంలో 18 లక్షలతో డ్రైయినేజీలు, మంచినీటి బోర్లు, మోటార్లు, వాటర్ పైపులైన్లు ఏర్పాటు చేశారు. అంతేగాక ఆర్లెగూడెం, బేతవోలు గ్రామంలో సీసీ రోడ్లు కూడా పూర్తి చేశారు. కానీ కరెంట్ సౌకర్యం కల్పించడం మరిచారు.

కరెంట్ సౌకర్యానికి నిధులు..

అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లలో కరెంట్ సౌకర్యం కోసం నిధులు కూడా మంజూరు అయ్యాయి. నారాయణపురంనకు 11 లక్షల 49 వేలు, ఆర్లెగూడెంలోని ఇళ్లకు 8 లక్షల 33 వేలు, బేతవోలులోని ఇళ్లకు 9 లక్షల 66 వేలు, పోలేనిగూడెంలోని ఇళ్లకు 8 లక్షల 9 వేలు చొప్పున కలెక్టర్‌కు ప్రతిపాదనలు కూడా పంపించారు. కలెక్టర్ నుంచి అనుమతి రావాల్సి ఉంది. డబుల్ బెడ్ ఇళ్లు నిర్మించి దాదాపుగా 5 ఏళ్లు కావస్తున్నా సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించకపోవడంతో ఇళ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అనుమతులొస్తే పనులు ప్రారంభిస్తాం



మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద విద్యుత్ సౌకర్యం తప్పా మిగిలిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాం. కరెంట్ సౌకర్యానికి కూడా సుమారుగా 39 లక్షలు నిధులు ఉన్నాయి. ఆ నిధులతో విద్యుత్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి కలెక్టర్‌కు పంపాం. కలెక్టర్ నుంచి అనుమతులు రాగానే విద్యుత్ శాఖతో మాట్లాడి పనులు ప్రారంభిస్తాం.

– లక్ష్మారెడ్డి, పీఆర్ ఏఈ, చిలుకూరు

కాంగ్రెస్ పార్టీలో వారసత్వ రాజకీయాలు

- నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



మునగాలలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న శానంపూడి సైదిరెడ్డి

మునగాల : కాంగ్రెస్ పార్టీలో వారసత్వ రాజకీయం కొనసాగుతున్నాయని బీజేపీ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి మునగాల మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గణపవరం క్రాస్ రోడ్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో సైదిరెడ్డి మాట్లాడారు. హుజుర్‌నగర్, కోదాడలో ఉత్తమ్ దంపతులు, నల్లగొండ, మునుగోడు నియోజకవర్గాల్లో కోమటిరెడ్డి సోదరులు, సాగర్ నియోజకవర్గంలో జానారెడ్డి కుమారుల ఆధిపత్యం కొనసాగుతుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే కేంద్ర సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు తగిన బుద్ధిచెప్పాలని కోరారు. నల్లగొండ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలన్నారు. బీజేపీ గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొబ్బా భాగ్యరెడ్డి, నూనె సులోచన, మల్లెబోయిన అంజియాదవ్, బొలిశెట్టి కృష్ణయ్య, రాష్ట్ర నాయకురాలు బందారు కవితారెడ్డి, స్థానిక నాయకులు మండవ చినసైదులు, దాసరి మధు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవలు విస్తృత పరచాలి



పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న వాసవీ, వనిత క్లబ్‌ల సభ్యులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల వాసవీ, వనిత క్లబ్‌ల సేవలను విస్తృత పరచాలని వాసవీ, వనిత క్లబ్ చైర్మన్‌లు లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతలు అన్నారు. సోమవారం నేరేడుచర్లలో వాసవీ, వనిత క్లబ్‌ల సేవా కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. క్లబ్‌ల నుంచి శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం పట్టణంలో పేద మహిళకు నిత్యావసర సరుకులతో పాటు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, ప్రధాన కార్యదర్శులు అశోక్, కవిత, సభ్యులు శ్రీనివాస్, జ్యోతి, హనుమంతరావు, సత్యనారాయణ, మధు, నటరాజ్, గోపాలకృష్ణ, హరి, పరమేశం, సైదయ్య, రాము, కోటేశ్వర్‌రావు, కిరణ్, కిషన్ తదితరులు ఉన్నారు.

పెదవీడులో పోలీసుల కార్డన్ సెర్చ్

- 48 వాహనాలు సీజ్



కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న సీఐ చరమందరాజు, ఎస్‌ఐలు, సిబ్బంది

మఠంపల్లి : మండలంలోని పెదవీడులో సోమవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ సీఐ గజ్జె చరమందరాజు విలేకరులతో మాట్లాడారు. కార్డన్ సెర్చ్‌లో అనుమతి లేని 40 బైక్‌లు, 3 ట్రాక్టర్లు, 3 ఆటోలు, 2 టాటా ఏస్ వాహనాలతో పాటు అక్రమంగా రవాణ చేస్తున్న 10 లీటర్ల నాటు సారాను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కర్యకలాపాలకు పాల్పడితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు రామాంజనేయులు, ముత్తయ్య, సైదులు, లక్ష్మీనారాయణ, 30మంది కానిస్టేబుళ్లు, 10మంది హోంగార్డులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి



మాచవరంలో ప్రభుత్వ భూమిలో గల బండపై మట్టి పోసిన రైతులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని కరక్కాయలగూడెం గ్రామ శివారు, మాచవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 194లో ప్రభుత్వ భూమిని కొందరు రైతులు మట్టి పోసి ఆక్రమించుకుంటున్నారని పలువురు గ్రామస్తులు తెలిపారు. సోమవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అక్రమార్కులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

రఘువీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న వరప్రసాద్‌రెడ్డి

కోదాడరూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మండలంలోని గుడిబండలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ సందర్భంగా మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండి.రఫీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామానికి చెందిన 30 బీఆర్‌ఎస్ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వంగవీటి గురునాథం, బ్రహ్మం, అప్పకొండలు, మహ్మద్, శ్రీను తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పీఏఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రఫీ, ఇర్ల నరసింహారెడ్డి, తూమాటి నాగిరెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, కుక్కడపు నాగరాజు, పులి రాజారావు, రామకృష్ణారెడ్డి, సైదులు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

హామీలను తుంగలో తొక్కిన కేంద్ర ప్రభుత్వం

హుజూర్‌నగర్ : రైతులకు, కార్మికులకు ఇచ్చిన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట తప్పి, నిరుద్యోగులను నట్టేట ముంచిన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. సంఘటిత రంగ కార్మికులు అనేక ఏళ్లు పోరాటాలు నిర్వహించి సాధించుకున్న హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కార్మికులు ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. మేడే వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు కందుల వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, ఎం.ధనరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌పద్మావతిలను విమర్శిస్తే సహించం

అనంతగిరి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగూడెంలో జరిగిన ప్రచారంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి.. ఉత్తమ్, పద్మావతిలపై అసభ్య పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. వారిని విమర్శించే స్థాయి జగదీశ్‌రెడ్డికి లేదని అన్నారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఆ దంపతులకు ఎటువంటి అక్రమ సంపాదన లేదని రాష్ట్ర ప్రజలే తమ కుటుంబసభ్యులుగా భావించి ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబూనాయక్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బుర్రా పుల్లారెడ్డి, బుర్రా నర్సిరెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల్ మీరా, నెల్లూరి బాబూరావు, కృష్ణ,నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

నడిగూడెం : గత బీఆర్‌ఎస్ పాలనలో పదేళ్లు మంత్రిగా ఉన్న జగదీశ్‌రెడ్డి నడిగూడెం మండలానికి చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిని విమర్శించే అర్హత జగదీశ్‌రెడ్డికి లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఓటమి ఖాయమని అన్నారు. నడిగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభకు జనాలు రాక ఫెయిల్ అయిందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, నాగిరెడ్డి లింగారెడ్డి, బాణాల నాగరాజు, సోమయ్య, విజయరామారావు, నాగరాజు, భిక్షం పాల్గొన్నారు.

ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



మునగాలలో ఆదిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మునగాల : నరసింహులగూడెంలో..

మునగాల : సీపీఎం సీనియర్ నాయకుడు ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని సీపీఎం అమర వీరుల స్మారక భవనంలో ఆదిరెడ్డి 27వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆదిరెడ్డి అని కొనియాడారు. నర్సింహులగూడెం పరిసర గ్రామాల్లో పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత ఆదిరెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, పార్టీ సీనియర్ నాయకుడు బుర్రి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు షేక్ సైదా, జూలకంటి కొండారెడ్డి, వీరబోయిన వెంకన్న, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసింహులగూడెంలో..

కాంగ్రెస్ గుండాల చేతిలో హత్యగావించబడిన మునగాల పరగణా ముద్దుబిడ్డ నరసింహులగూడెం కమ్యూనిస్టు యోధుడు ముదిరెడ్డి ఆశయ సాధనకు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్వగ్రామమైన నరసింహులగూడెంలో ఆదిరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మారం వెంకటరెడ్డి, గ్రామ నాయకులు పిడమర్తి అబ్రహం, ఉబ్బపెల్లి సత్యనారాయణ, సొంపంగు నర్సయ్య, సామపంగు నాగేశ్వరరావు, ఆంజనేయులు, కాంపాటి ప్రశాంత్, కాంపాటి ఎల్లయ్య, కాంపాటి వెంకన్న, ఉయ్యాల లక్ష్మి, చిర్రా లక్ష్మి, ఉదయమ్మ, సాయమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం దివంగత సీపీఎం నాయకుడు ముదిరెడ్డి ఆదిరెడ్డి 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, బెల్లంకొండ హనుమయ్య, రేఖ తిరపయ్య, మస్తాన్, వెంకన్న, పాల్గొన్నారు.

ఆదిరెడ్డి ఆశయాలు సాధిద్దాం

కోదాడరూరల్ : పేద ప్రజల కోసం అహర్నిశలు పనిచేసి అసువులు బాసిన దివంగత ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయాలను సాధిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదిరెడ్డి 27వ వర్ధంతి సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, శ్రీనివాస్, రాములు, వెంకన్న, సైదులు, కోటేశ్వరరావు, నాగరాజు, మధు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు

- 12 మందిపై కేసు నమోదు
- తొమ్మిది వాహనాలు సీజ్



పట్టుబడ్డ బెల్లం, వాహనం, నిందితులతో ఎక్సైజ్ అధికారులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 26 లీటర్ల నాటు సారా, 850 కిలోల పటిక, 105 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని 9 వాహనాలు సీజ్ చేసి 12 మందిపై కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చింతలపాలెం మండలం పీక్లానాయక్ తండాకు చెందిన లావుడ్యా బుజ్జి తన ట్రాక్టర్‌లో 5 బస్తాల్లో 250 కిలోల పటికను కొత్త తండాలో సారా తయారీదారులకు సరఫరా చేస్తుండగా పట్టుకుని ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. దొండపాడులో 100 కిలోల పటికను బైక్‌పై తెస్తున్న ఓ వ్యక్తి పోలీసుల రాకను చూసి వాహనాన్ని వదిలిపెట్టి పారిపోగా వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. మేళ్లచెరువు మండలం శివబాలాజీతండాకు చెందిన బానోతు సైదా 10 లీటర్ల నాటు సారాను బైక్‌పై తరలిస్తుండగా పట్టుకుని అతనిపై కేసు నమోదు చేశారు. మఠంపల్లి మండలం కొత్తతండాకు చెందిన బాణోత్ యలమంద 100 కిలోల పటికను తరలిస్తుండగా పట్టుకుని ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు. మట్టపల్లికి చెందిన ధర్మేంద్ర కారులో ఏపీకి మద్యం తరలిస్తుండగా పట్టుకుని 105 మద్యం సీసాలతో పాటు కారును సీజ్ చేసి కేసు నమోదు చేశారు. దోనబండకు చెందిన మాలోతు సైదా టీవీఎస్‌పై 6 లీటర్ల నాటు సారా తరలిస్తుండగా ఆ వాహనాన్ని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేశారు. పాలకవీడు మండలం బెట్టేతండాకు చెందిన చత్రు, అశోక్, గణేష్‌లు 250 కిలోల పటికను ఆటోలో తరలిస్తుండగా పట్టుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అదేగ్రామానికి చెందిన అశోక్ ద్విచక్ర వాహనంపై 10 లీటర్ల సారా తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఏపీలోని ఎన్‌టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బుధవాడకు చెందిన గుగులోతు రమేష్ 150 కిలోల పటికను మేళ్లచెరువు మండలానికి తరలిస్తుండగా పట్టుకుని వాహనం సీజ్ కేసు నమోదు చేశారు. నిందితులను ఆయా మండలాల తహసీల్దార్ల వద్ద బైండోవర్ చేసినట్లు సీఐ వివరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐలు జగన్‌మోహన్ రెడ్డి, దివ్య, వెన్నెల, గోవర్ధన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్

సూర్యాపేట : అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చిందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. సోమవారం నల్లగొండ పార్లమెంటు బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని 43వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, నాయకులు బత్తుల ఝాన్సీ, రమేష్, సుంకరి రమేష్, భరత్, విక్రమ్, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నిత్య కల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని సోమవారం విశేషంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, నిత్యహోమం పూర్తిగావించి శ్రీస్వామి అమ్మవార్లను వధూవరులుగా అందంగా ముస్తాబు చేసి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం రసవత్తరంగా రక్తిగట్టించారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణం నిర్వహించారు. శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రవేశం గావించి నీరాజన మంత్రపుష్పాలతో మహానివేదన చేశారు. శివాలయంలో శ్రీరామలింగేశ్వరస్వామికి ఏకాదశరుద్రాభిషేకం చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నడి రోడ్డుపై పూజలతో భయాందోళన

మునగాల : మండలంలోని రేపాల, విజయరాఘవపురం గ్రామాల మధ్య నడిరోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తులు రాత్రిపూట చేస్తున్న వివిధ రకాల పూజలతో రెండు గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొంతకాలంగా రెండు గ్రామాల మధ్య రోడ్డుపై బుధ, శనివారాల్లో రకరకాల వస్తువులు, పాతగుడ్డలు, నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, నల్లకోడి, గుడ్లు, కొబ్బరికాయలు మూటగట్టి ఉంచుతున్నారు. దీంతో రాత్రిపూట ఈ రోడ్డు మీదుగా వెళ్లే ప్రజలు భయపడిపోతున్నారు. వేగంగా వచ్చే వాహనదారులు రోడ్డు మీద ఉన్న వీటిని తప్పుకొనిపోయే క్రమంలో ప్రమాదాల బారిన కూడా పడుతున్నారు. అర్ధరాత్రి వేళ ఇలాంటి పూజలు చేస్తుండడంతో చేతబడి పేరుతోనే మంత్రగాళ్లతో చేయిస్తున్నారని ప్రజలు అనుమాన పడుతున్నారు. ఇలాంటివి జరగకుండా పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలని, మూఢ నమ్మకాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

లాడ్జీలలో తనిఖీ



లాడ్జీలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని పలు లాడ్జీలను ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా లాడ్జీల్లో రికార్డులను తనిఖీ చేశారు. రాత్రి వేళల్లో బస చేసేవారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బస చేసేందుకు వచ్చే వారి ఆధార్‌తో పాటు వివరాలను తప్పకుండా నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. లాడ్జి పరిసర ప్రాంతాలు కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అపరిచత వ్యక్తులకు లాడ్జీలు ఇచ్చే సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మే డే వేడుకలను విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్ : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు ఉపేందర్

హుజూర్‌నగర్ : మేడే వేడుకలను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ (బీఆర్‌ఎస్‌కేవీ అనుబంధ సంఘం) గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో బీఆర్‌ఎస్ కేవీ అనుబంధ సంఘాలు నిర్వహించే మే 1న మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్.మల్లయ్య, సైదులు, యర్రయ్య, వెంకన్నరెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే)ను జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా ఇన్‌చార్జ్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం నిర్వహించబోయే మే డే వేడుకల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, భీమపంగు శంకర్, కాసర్ల వెంకట్, వేనేపల్లి వీరబాబు, శ్రీనివాసచారి పాల్గొన్నారు.